# ప్రజాశక్తి

బుధవారం 15 నవంబర్ 2023

8 పేజీలు




విశాఖపట్నం



అనకాపల్లి

# బల్క్ డ్రగ్ పార్కుపై రాంకీ కన్ను ?

◆ డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తు ◆ కొనసాగుతున్న ఆరోపణలు




**ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి**

జిల్లాలోని పరవాడ ఫార్మా సిటీ డెవలపర్‌గా డబ్బులు రుచి మరిగిన రాంకీ యాజమాన్యం నక్కపల్లి మండలంలో ఏర్పాటుకానున్న బల్క్ డ్రగ్ పార్కు డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ కాలుష్యంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్రమైన సమస్యలతో బాధపడుతున్నారు. ఫార్మా సిటీ డెవలపర్‌గా వ్యవహరిస్తున్న రాంకీ యాజమాన్యంపై అనేక ఆరోపణలున్నాయి. ఫార్మా సిటీలోని వ్యర్థ రసాయనాలను శుద్ధిచేయకుండా సముద్రం లోకి, కాలువల ద్వారా చెరువుల్లోకి వదులుతున్నట్లు విమర్శలున్నాయి. పలుసార్లు కాలుష్య నియంత్రణ మండలికి కూడా స్థానికులు ఫిర్యాదు చేశారు. గ్రీన్ బెల్ట్‌కు కేటాయించాల్సిన స్థలాన్ని కూడా విడిచిపెట్ట కుండా అమ్ముకున్నట్లు ఆరోపణలున్నాయి. కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం, సముద్రంలో చేపలు చనిపోవడంతో మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినడం వంటి పలు అంశాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో రాంకీ యాజమాన్యంపై సిపిఎం పిటిషన్ వేసింది. ఇలా.. పలు ఆరోపణలు కొనసాగుతుండగానే నక్కపల్లిలోని బల్క్ డ్రగ్ పార్కు డెవలప్‌మెంట్ కోసం రాంకీ దరఖాస్తు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయాన్ని రాంకీ తరపున భూ వ్యవహారాలు చూసే ఒక ఉద్యోగి తెలిపారు.

**అడుగడుగునా ఉల్లంఘనలు**

ఎన్ని ఆరోపణలున్నా, ఫిర్యాదులు చేస్తున్నా యాజమాన్యం తమ తప్పిదాలను సరిదిద్దుకోవడంలేదు. పరిశ్రమల నుంచి వెలువడ్డ రసాయనాలు నిల్వచేసుకొనేందుకు కాలుష్య నియంత్రణ మండలి అనుమతుల్లేకుండా తానాం వద్ద చెరువు తవ్వకాలను చేపట్టింది. స్థానికుల ఫిర్యాదుపై కాలుష్య నియంత్రణ మండలి జోక్యంతో పనులు ఆపింది. ఈ ఉల్లంఘనలు చాలవన్నట్లు ఇప్పుడు తాజాగా నక్కపల్లిలో ఏర్పాటుకానున్న బల్క్ డ్రగ్ పార్కుపై రాంకీ కన్ను పడింది. కాకినాడ సెజ్ నుంచి బల్క్ డ్రగ్ పార్కును నక్కపల్లికి తరలించాలని సెప్టెంబర్ 20న రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిన విషయం విదితమే. అయితే ఇక్కడకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయం చేయకముందే రాంకీ యాజమాన్యం దరఖాస్తు చేసుకున్నట్లు మిగతా 2లో..




అనకాపల్లి మీదుగా విజయవాడకు సాగుతున్న బైకు ర్యాలీలో లోకనాథం, ఉక్కు కార్మికులు

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తక్షణం ఆపాలి

◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం
◆ విశాఖ నుంచి విజయవాడకు ఉక్కు కార్మికుల బైకు ర్యాలీ

**ప్రజాశక్తి - ఉక్కునగరం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను కేంద్రం తక్షణం ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. విజయవాడలో జరుగుతున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభకు సిపిఎం, స్టీల్ సిఐటియు కమిటీల ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలి నుంచి తరలివెళ్తున్న ఉక్కు కార్మికుల బైకుర్యాలీని ఉద్దేశించి ఆయన మంగళవారం మాట్లాడారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడటంలో రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పోరాటాలతోనే ప్లాంట్‌ను కాపాడుకోగలమన్నారు. కార్యక్రమంలో స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, అధ్యక్షులు వైటి.దాస్, సిపిఎం స్టీల్ జోన్ కార్యదర్శి శ్రీనివాసరాజు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు డి.సురేష్ బాబు, కెఎస్ఎన్.రావు, సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు, స్టీల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, అధ్యక్షులు జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి :** ఉక్కు కార్మికుల బైకు ర్యాలీ అనకాపల్లి నెహ్రూ మిగతా 2లో..

## ఘనంగా బాలల దినోత్సవం

▶ వార్త 7లో..

## 16న జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక

▶ వార్త 2లో..

## ఇళ్లకు 'ఉపాధి' నిధుల కేటాయింపులో అవకతవకలు

▶ వార్త 8లో..



ర్యాంకు సాధించడంతో ఆనందోత్సాహాల నడుమ విసి ప్రసాద్‌రెడ్డి, తదితరులు

# ఏయుకు నాక్ ఎ ++ ర్యాంకు

కొత్త చరిత్ర లిఖించాం : విసి ప్రసాద్‌రెడ్డి వార్త మెయిన్‌లో..

# నేటి నుంచి రాత్రి విమానాలు బంద్

◆ 2024 ఏప్రిల్ 1 వరకూ అమలు ◆ రన్ వే పునరుద్ధరణ పనుల పేరిట 'షట్‌డౌన్'

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో**

నేటి నుంచి విశాఖ ఎయిర్ పోర్టులో రాత్రి పూట విమానాల రాకపోకలను దాదాపు ఆరు నెలల పాటు నిలుపుదల చేయనున్నారు. ఎయిర్ పోర్టులో రన్ వే పునరుద్ధరణ పనుల కోసం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇన్ని నెలల పాటు ఒక విమానాశ్రయంలో రాకపోకలను రద్దు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్, పూణె, ఢిల్లీ తదితర చోట్ల గతంలో రన్ వే పనులు 15 నుంచి 20 రోజుల్లో పూర్తిచేసి విమాన రాకపోకలకు ఆటంకం లేకుండా చేశారు. కానీ విశాఖ ఎయిర్‌పోర్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అత్యంత అసాధారణ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పలు రాజకీయ పార్టీలు, ఎయిర్ ట్రావలర్స్ సంస్థలు, విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ పలు మార్లు కేంద్ర ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేకపోయింది. తాజా నిర్ణయం మేరకు బుధవారం రాత్రి 9 గంటల నుంచి ఆరు నెలలపాటు ప్రతిరోజూ ఉదయం 8 గంటల వరకూ విమానాల రాకపోకలు ఉండవు. ఆ సమయాన్ని తగ్గించాలంటూ ఎయిర్ పోర్టు అధికారులు సైతం ఇండియన్ నేవీ అధికారులను కోరారు. రన్ వే పనుల కోసం రాత్రిపూట విమానాల రాకపోకలను నిలుపుదల చేయాల్సిందేనని తూర్పునౌకాదళం చీఫ్ తాజాగా వెల్లడించారు.



విశాఖ ఎయిర్ పోర్టు (ఫైల్ ఫొటో)

**నేవీ ఆపరేషన్స్, సెక్యూరిటీ కోసమేనా?**

తూర్పు నౌకాదళం ప్రధాన కేంద్రంగా విశాఖపట్నం, ఈ ఎయిర్‌పోర్టుకు ఆనుకునే ఇండియన్ నేవల్ స్టేషన్ (ఐఎన్ఎస్) డేగా ఉండడంతో భద్రత రీత్యా కూడా ఎయిర్ పోర్టులో సివిల్ ఆపరేషన్స్ నియంత్రణ కోసం తొలి మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

## బల్క్ డ్రగ్ పార్కుపై రాంకీ కన్ను?

తెలిసింది. కాకినాడ సెజ్‌లో బల్క్ డ్రగ్ పార్కును మత్స్యకారులు, ప్రజలు వ్యతిరేకించడంతో నక్కపల్లికి ప్రభుత్వం తరలించింది. దీని ఏర్పాటుకు రెండువేల ఎకరాల భూమి డెవలప్‌మెంట్ బాధ్యతను పరవాడ ఫార్మా తరహాలో రాంకీకి అప్పగించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## రాత్రి విమానాలు బంద్

నుంచి నేవీ దీనిపై ఆలోచన చేస్తోంది. కానీ ప్రయాణికుల కోసం అభివృద్ధి పనులు ఎయిర్‌పోర్టులో ముందుకు సాగుతూనే ఉన్నాయి. ఇటీవలే రూ.60 కోట్లతో విదేశీ ప్రయాణికుల కోసం ప్రత్యేక టర్మినల్ ఒకటి నిర్మించారు. సరిగ్గా ఇదే సమయంలో ఆపరేషన్స్ నిలిపివేసే నిర్ణయంతో ఆపరేటర్లు డీలా పడ్డారు. మరో టర్మినల్ రూ.240 కోట్లతో ప్రతిపాదన దశలో ఉంది. అంతర్జాతీయ సర్వీసుల విషయం చూస్తే కోవిడ్ అనంతరం సింగపూర్ ఫ్లైట్ మాత్రమే పునరుద్ధరణ జరిగింది. ఇతర ఎయిర్‌లైన్స్ ఇండిగో, ఎయిర్ ఏసియా, వియత్‌జెట్ ఎయిర్, శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ అండ్ థాయ్ ఎయిర్‌వేస్ గతంలో ఆపరేషన్స్ చేసేవి. ఇప్పుడిప్పుడే కొలంబో, దుబాయ్, బ్యాంకాక్, హనోయ్, హోచిమిన్ సిటీ, కౌలాలంపూర్‌కు సర్వీసులు నడిపేందుకు యాజమాన్యాలు సిద్ధమవుతున్న తరుణంలో ఈ తాజా నిర్ణయం శరాఘాతంగా మారింది.

### నిమ్మకు నీరెత్తినట్టు కేంద్రం

నెలల తరబడి ఎయిర్‌పోర్టులో రాత్రి ఆపరేషన్స్ నిలిపివేసే నిర్ణయంతో అంతర్జాతీయ సర్వీసులపై ప్రభావం పడనుంది. ఈ నేపథ్యంలో బిజెపి నాయకులు జివిఎల్.నరసింహారావు, ఎపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి, వైసిపి విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ వేర్వేరుగా కేంద్రానికి విశాఖ ఎయిర్ పోర్టులో తాజా పరిస్థితిని వివరించారు. నిర్ణయాన్ని పున:సమీక్ష చేయాలని కోరినా కేంద్రం పట్టించుకోలేదు. ప్రయాణికుల సంఖ్య పెరిగే సమయంలో రన్ వే పనుల పేరుతో నెలల తరబడి ఎయిర్‌పోర్టును మూసేసే నిర్ణయంపై ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్, ఎయిర్ కార్గో ఆపరేటర్లు సైతం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అర్ధరాత్రి నుంచి ఉదయం 6 గంటల వరకూ నిలిపినా పెద్ద సమస్య లేదని కూడా కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు విన్నవించినా లెక్కచేయలేదు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తక్షణం ఆపాలి

చౌక్ జంక్షన్ మీదుగా సాగింది. ఈ ర్యాలీకి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు. స్థానికంగా జరిగిన కార్యక్రమంలో లోకనాథం మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సొంత గనులు కేటాయించాలని ఈ ర్యాలీ సాగిస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపికి, రాష్ట్రంలోని వైసిపికి ప్రజల కష్టాలు పట్టడం లేదన్నారు. ప్రజా సమస్యలపై టిడిపి, జనసేనలు సైతం నోరుమెదపకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎ.రాజు, సిహెచ్.శివాజీ, కె.తేలయ్యబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, జి. తరుణ్ పాల్గొన్నారు.



దీక్షల్లో కూర్చున్న ఐఎన్‌టియుసి నాయకులు

## 955 రోజులకు ఉక్కు జెఎసి దీక్షలు

విశాఖ స్టీల్ ప్లాంట్ అందరిదీ అని ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 955వ రోజుకు చేరాయి. దీక్షలో ఇండియన్ నేవీ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐఎన్‌టియుసి) రిటైర్డ్ ఉద్యోగులు కూర్చున్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా శిబిరంలో ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ఒక ఆర్థిక దేవాలయం అన్నారు. దీక్షల్లో కూర్చున్న వారిలో బొడ్డేటి తాతారావు, పిట్ట శ్రీహరి, మంగపతి రావు, కె.వెంకటేశ్వరరావు, ఎస్ఆర్.షరీఫ్, కెఎస్ ఆర్.పట్నాయక్ పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM**
**A.S.178/2017 in O.S.1494/2010**

**Between:**
Smt. Emandi Sankar Rao (died) and others ...Appellants
**And:**
Sri Gangalla Danayya (died) & others ...Respondents

**NOTICE**

To,
**R-22: Sri Allipalli Appoji Rao,** S/o. Ammoru, Hindu, aged about 70 years, R/at D.No.32-10-49, Allipuram, Visakhapatnam.

Please take notice that the above appeal A.S.178/2017 in O.S.1494/2010 filed by appellants against you stands posted to **05-12-2023** for your notice and appearance. So you are hereby informed to appear before the Hon'ble VII Addl. District Judge Court at Visakhapatnam on **05-12-2023** at **10:30 A.M** in person or through Advocate otherwise an ex-parte order will be passed against you.

(By Order of the Hon'ble Court)
**BEVARA SATYANARAYANA,**
**BEVARA (K) DEEPTHI SREE**
Advocates,
Visakhapatnam.

# ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రైవేటీకరణ ఆపాలి

**సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు**

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** ఆర్‌కె.బీచ్‌లో జివిఎంసి ఆధునీకరించిన ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ స్విమ్మింగ్ పూల్‌ను మూడేళ్లపాటు బివిఎస్ కెమికల్స్ అనే సంస్థకు ధారాదత్తం చేయడానికి ఈ నెల 15న జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో అజెండా పెట్టారని, ఈ ప్రతిపాదనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ ఫ్లోర్ లీడర్, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు. మంగళవారం ఈ మేరకు జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి ఆయన లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఉమ్మడి ఆస్తులను అధికార పార్టీ నాయకులకు ధారాదత్తం చేయటానికే ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారని భావిస్తున్నామన్నారు. ఈ నిర్ణయం విశాఖ ప్రజల ప్రయోజనాలకు తీవ్రనష్టం చేకూరుస్తుందని తెలిపారు. జివిఎంసియే స్విమ్మింగ్ పూల్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మూడేళ్లకు నిర్వాహణ కోసం స్విమ్మింగ్ పూల్‌ను లీజుకు ఇస్తున్నట్లు పేర్కొన్నారని, ఆ తరువాత 33 ఏళ్లకు ధారాదత్తం చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. అంతేగాక ఒకే ఒక్కరు టెండర్‌లో పాల్గొనటం, ఆ తరువాత రెండో టెండర్ రావటం కూడా పలు అనుమానాలకు దారితీస్తోందన్నారు. గతంలో ఎంవిపి కాలనీలో రూ.20 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను కూడా ఐదేళ్ల పాటు ప్రైవేట్ సంస్థకు అప్పగించారన్నారు. ఇప్పుడు ఆ సంస్థ ప్రజల దగ్గర నుండి రూ.4 వేల నుండి రూ.6 వేల వరకూ నెలవారీ ఫీజులు వసూలు చేస్తోందన్నారు.

# ఇండస్‌లో హృద్రోగులకు అరుదైన పరికరం అమరిక




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** గుండె బృహద్ధమనికి సంబంధించిన అరుదైన అనోరిజం ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న ఇద్దరు రోగులకు శస్త్రచికిత్స, కోత లేని టవర్ వైద్య విధానంలో ఎండోవాస్కులర్ డివైస్‌ను విజయవంతంగా గుండెలో అమర్చి వారి ప్రాణాలను కాపాడినట్లు ఇండస్ హాస్పిటల్స్ కార్డియో థొరాసిక్, వాస్కులర్ సర్జన్ డాక్టర్ హరివదన్ లుక్కా తెలియజేశారు. మంగళవారం దసపల్లా హోటల్‌లో వాసుగన్ మెడికల్ స్పెషాలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ ఇండస్ ఆసుపత్రి వైద్య బృందం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి కేసు అనకాపల్లి జిల్లాకు చెందిన 38 ఏళ్ల వ్యక్తి థొరాసిక్ అయోర్టిక్ అనూరిజం గుండె బృహద్ధమని చీలికతో అత్యవసర గదికి వచ్చారని, ఇండస్ హాస్పిటల్లో కోతలేని టవర్ ప్రక్రియను ఎంచుకున్నారని తెలిపారు. రెండో కేసు కింద క్లాస్-4 థొరాసిక్ బృహద్ధమని చీలిక, ఎడమ కాలు ఛిద్రమైన గాయంతో రోడ్డు ప్రమాదానికి గురైన దాదాపు 21 ఏళ్ల యువకుడు ఇండస్ ఆసుపత్రిలోని అత్యవసర విభాగానికి వచ్చారని, మూడు సార్లు కార్డియాక్ అరెస్టుకు గురయ్యాడని తెలిపారు. వారిరువురినీ ఎలా రక్షించిందీ తెలిపారు. సమావేశంలో ఇండస్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎస్.శ్రీధర్ పాల్గొన్నారు.

## 16న జెడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక

**ప్రజాశక్తి - విశాఖపట్నం :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికను ఈ నెల 16న నిర్వహించనున్నట్లు జెడ్‌పి సిఇఒ ఎం.పోలినాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ ఆ రోజు ఉదయం 11 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు.



**IN THE HONORABLE COURT OF THE IIND ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT BHEEMILI.**
**O.S. 326/ 2023.**

Between: - **Kocherlla Ramu,** S/o. Ramana, Hindu, aged 39 years, Carpenter, Presently residing at D.No: 4-102, Sundar Nagar, Old Dairy form, Visakhapatnam town and District; ...Plaintiff.
And:-
**01). Bugata Kishore,** S/o. Ramu, Hindu, aged about 42 years, Finance Business, residing at D.No: 4-40, Sundar Nagar, Old Dairy form, Visakhapatnam town and District.
**02). Bugata Anitha,** W/o. Kishore, Hindu, aged 37 years, Cloth Business, Residing at rest do- ... Defendants.

**NOTICE**

Please take notice that the above case O.S. 326/2023 stands posted on **11-12-2023** for your appearance before the Court, therefore as per Orders of Honorable court your are hereby directed to appear before the Court on**11-12-2023 at 10.30A.M** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

**(By the Order of Court)**
**M. V. KAMESWARA RAO**
**P. SUJATHA**
**Advocates,**
**Visakhapatnam. Cell: 9441568879.**

**IN THE HONORABLE COURT OF THE IIND ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT BHEEMILI.**
**I.A. 262/2023 IN O.S. 326/ 2023.**

Between:- **Kocherlla Ramu,** S/o. Ramana, Hindu, aged 39 years, Carpenter, Presently residing at D.No: 4-102, Sundar Nagar, Old Dairy form, Visakhapatnam town and District; --Petitioner/Plaintiff.
And:-
**01). Bugata Kishore,** S/o. Ramu, Hindu, aged about 42 years, Finance Business, residing at D.No: 4-40, Sundar Nagar, Old Dairy form, Visakhapatnam town and District.
**02). Bugata Anitha,** W/o. Kishore, Hindu, aged 37 years, Cloth Business, Residing at rest do- --Respondents/Defendants.

**NOTICE**

Please take notice that the above case I.A. 262/2023 in O.S. 326/2023 stands posted on **11-12-2023** for your appearance before the Court, therefore as per Orders of Honorable court your are hereby directed to appear before the Court on **11-12-2023 at 10.30A.M** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

**(By the Order of Court)**
**M. V. KAMESWARA RAO**
**P. SUJATHA**
**Advocates,**
**Visakhapatnam. Cell: 9441568879.**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM**
**I.P. 19/2023**

Between:
Boddepalli Nagamani, W/o Manmada Rao, Hindu, aged about 39 years, resident of D.No.8-29-1, Sai Nagar, Thotapalem, Vizianagaram Municipal Corporation, Vizianagaram District. ......Petitioner
A N D:
ChintalaSrinivasaRao and 7 others .....Respondents

**NOTICE TO RESPONDENT NO. 3, 7, 8**
**Hearing date: 28-11-2023.**

3. Seepona Balaji Rao, S/o Ramana, aged about 34 years, working in M.P.U.P. School, Sangupeta Village, Reddipalli (Post), Padmanabham. Mandal, Visakhapatnam District.
7. Mandala SriniVasu, S/o Sathosh Kumar, aged about 46 years, Heritage Milk Distributor, P.M.Palem, II Bus Stop, Visakhapatnam.
8. Annepu Venkatesh, S/o Chandu, NAD Bus Stop back side, Mana Apollo Medical Shop, Opp. Church, Visakhapatnam.

ఇందు మూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా మరియు టౌన్, తోటపాలెం, సాయినగర్, డోర్‌నెంబర్ 8-29-1 కాపురస్థులు బుడ్డేపల్లి మన్మధరావు గారి భార్య బుడ్డేపల్లి నాగమణి గారు తనకున్న అప్పులు చెల్లించలేని శక్తిలేదని తీర్చుచేయమని మరియు పైనతెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No.19/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 28-11-2023దిన ఉదయం గం॥ 10-30 ని॥** పైనతెలిపిన కోర్టులో హాజరుకావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

**//BY ORDER OF THE HONOURABLE COURT//**
**D.SIVA PRASAD**
ADVOCATE, Kothavalasa,
VIZIANAGARAM
Mobile No. 9705751794.

### ఎఆర్‌సికి ఎలుగుబంటి

**ప్రజాశక్తి - ఆరిలోవ** : విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలో జనావాసాల్లో సంచరిస్తున్న మగ ఎలుగు బంటిని ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాల వెటర్నటీ అసిస్టెంట్ సర్జన్ నేతృత్వంలో విజయనగరం అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో సోమవారం మత్తు ఇంజక్షన్ ఇచ్చి బంధించారు. బంధించిన ఆరేళ్ల ఎలుగు బంటిని ప్రత్యేక వాహనంలో విశాఖ జూ ఎదురుగా ఉన్న జంతు సంరక్షణా కేంద్రానికి సోమవారం రాత్రి సురక్షితంగా చేర్చారు. పట్టు బడ్డ ఎలుగు బంటి మెడ, కాళ్ళ చుట్టూ ఉన్న ఉచ్చులు తొలగించి వెటర్నరీ సర్జన్ ప్రథమ చికిత్స అందించినట్టు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా తెలిపారు.

### అప్పన్నను దర్శించిన ఐఎఎస్

**ప్రజాశక్తి-సింహాచలం:** సింహాద్రి అప్పన్నను ఐఎఎస్ అధికారి రోణంకి గోపాలకృష్ణ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వీరు కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ ప్రత్యేక పూజలు జరిపారు. వారిని ఇఒ శ్రీనివాసమూర్తి సాలువతో సత్కరించి, ప్రసాదాన్ని అందించారు.

## 'సాంకేతిక' క్రీడాకారులకు పతకాల పంట

**ప్రజాశక్తి- పిఎం పాలెం :** ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో సాంకేతిక విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఏడు పతకాలు సాధించారని ఆళ్వార్ దాస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆళ్వార్ దాస్ తెలిపారు. సుమారు 190 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో సాంకేతిక కళాశాల నుంచి పలు విభాగాలలో ఏడుగురు క్రీడాకారులు ఒక రజితం, ఆరు కాంస్య పతాకాలు సాధించినట్లు వివరించారు. విజేతలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఉమెన్స్ విభాగంలో పి.సౌజన్య రజత పతకం, మిగిలిన విభాగాల్లో పి.బేబీలలిత, జి.యామిని, ఎం.శ్యామల, ఓం ప్రకాశం మిశ్రా, వి.మనోజ్‌కుమార్, పి.దిలీప్‌కుమార్ కాస్య పతకాలు సాధించారని కళాశాల పీడీలు ఎమ్.సురేష్, ఎన్.రాజారావు,



పతకాలు సాధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు

వెయిట్ లిఫ్టింగ్ కోచ్ ఇ.శివకుమార్ తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను సాంకేతిక క్యాంపస్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ చందులాల్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధు బాట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.నాగేశ్వరరావు, ఇంఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.సాయిలక్ష్మి, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

## అంకితభావంతో పనిచేయాలి : కోలా

**ప్రజాశక్తి -మధురవాడ :** సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ అంకితభావంతో పనిచేయాలని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పిలుపునిచ్చారు. ఎండాడలోని పార్టీ కార్యాలయంలో వైసిపి విశాఖపట్నం జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల జోనల్ ఇన్‌ఛార్జులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ, ఈ నెలలో ప్రారంభం కాబోయే రెండో విడత సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని చెప్పారు. ఈ సందర్భంగా కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో దామా సుబ్బారావు, పీలా ఉమారాణి, జి.రవిరెడ్డి, కె.బద్రీనాథ్, వంకాయల మారుతి ప్రసాద్, జగ్గపల్లి అప్పలరాజు, నీలపు వెంకటరమణా రెడ్డి, మసిన లక్ష్మి, పల్లా చిన్నతల్లి, కోమటి శ్రీనివాసరావు, రోజా తదితరులు పాల్గొన్నారు.

### సముద్రం మధ్యలో నిలిచిన మరబోటు

**ప్రజాశక్తి -భీమునిపట్నం :** సాంకేతికలోపం తలెత్తడంతో ఓ మరబోటు భీమిలి తీరంలోని పోలమాంబ గుడి సమీపాన సముద్రంలో నిలిచిపోయిన ఘటన మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న కొందరు మత్స్యకారుల కథనం ప్రకారం.. మండలంలోని చిననాగమయ్యపాలెం గ్రామానికి చెందిన మరబోటు సోమవారం తెల్లవారుజామున విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి బయల్దేరింది. బోటులో సాంకేతిక లోపం వల్ల భీమిలి తీరంలో నిలిచిపోయింది. డ్రైవర్ సమయస్ఫూర్తి వల్ల బోటులో ఉన్న ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. సముద్రంలో రాళ్ల మధ్య బోటు ఇరుక్కుపోవడంతో బోటు దెబ్బతిందని, ఆస్తి నష్టం ఎక్కువగా జరిగినందున బోటు యజమానికి తగిన నష్ట పరిహారం చెల్లించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రభుత్వాన్ని కోరారు.

### స్టీల్ వాటర్ ట్యాంకులు, కుర్చీల పంపిణీ

**ప్రజాశక్తి -ఆనందపురం :** బాలల దినోత్సవం సందర్భంగా గంభీరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భీమిలికి చెందిన పివివై.ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు రెండు స్టీలు వాటర్ ట్యాంకులు, నాలుగు కుర్చీలు, స్టూళ్ల విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యువివి.ప్రసాద్, ఉపాధ్యాయులు వరలక్ష్మి, దాతలు పివివై.ప్రసాద్, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

**56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అనకాపల్లి, విశాఖ జిల్లాల్లోని పలు గ్రంథాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు చోట్ల జాతీయ జెండాలను ఆవిష్కరించారు.**

**దేవరాపల్లి :** స్తానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రంథాలయం ఆవరణలో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారి ఓ.శ్రీనివాసరావు, స్థానిక యుపిపి పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ రామారావు, గొల్లు రామ్మూర్తి, రాంబాబు, ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**యలమంచిలి :** స్థానిక శాఖా గ్రంధాలయంలో వారోత్సవాలు సందర్భంగా డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలేజి మాజీ వైస్ ప్రిన్సిపాల్ పూరీ జగన్నాథ్, ఉపాధ్యాయులు వై.సత్యనారాయణ, ఏసుదాసు, వై.అప్పారావు, షేక్ అబ్దుల్లా, శ్రీనివాస్, సూరిబాబు, చిన్నారులు పాల్గొన్నారు.

**కశింకోట :** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైసి ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, హైస్కూల్ హెచ్‌ఎం ఎంఆర్‌వి.అప్పారావు, గ్రంథాలయం అధికారి కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

**మునగపాక రూరల్ :** స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎల్వి రమణ జరిగిన వారోత్సవాల్లో ఎంఇఒ వేణుగోపాలరావు, జెడ్పీ స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు నెహ్రూ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పెంటకోట తులసిరావు, ఎంపీపీ- 3 స్కూల్ హెచ్‌ఎం శివకోటి దుర్గాప్రసాద్, సిఆర్పి అచ్యుత కృష్ణ, పాఠకులు పాల్గొన్నారు.

**సబ్బవరం :** స్థానిక శాఖా గ్రంధాలయంలో ఉత్సవాలను తహశీల్దార్ బి.సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారి వి శిరీష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ డి.ప్రసాదరావు, ఎంఈఓ-1 లక్ష్మణరావు, ఎంఈఓ-2 బిఎస్ఎన్ మూర్తి, హెచ్‌ఎంలు తిరుపతిరావు, నాగేశ్వరి, ఉపాధ్యాయులు సింహాద్రి, రాణి, ఆర్‌ఐ వీరయ్య పాల్గొన్నారు.

**పరవాడ :** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంధాల అధికారి కెవి లక్ష్మణరావు అధ్యక్షతన వారోత్సవాలు, బాలల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉక్కు సాహిత్య సమైక్య అధ్యక్షులు కెవి రామారావు, జంగాల నాగేశ్వరరావు, 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**అచ్యుతాపురం :** గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మండల కేంద్రంలో గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రంథాలయం ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి ఎంఇఒ రోజామణి పూలమాల వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె విమలనాయుడు, ఎన్ కుమార్, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**అనకాపల్లి :** స్థానిక శాఖవీధి గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సబ్‌జైల్ సూపరింటెండెంట్ వైఎన్.గణేశ్ రెడ్డి ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల నివాళి లర్పించారు. అనంతరం గ్రంథాలయ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బల్లా నాగభూషణం, గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు, బూడిద నాగేశ్వరరావు, ఇమ్మిడి శెట్టి చక్రపాణి, జిఎస్‌కె. సాయిబాబా పాల్గొన్నారు.

**కొత్తకోట** : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి ఆర్ వరహమణి ఆధ్వర్యంలో 56వ జాతీయ శాఖ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కోన లోవరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఉప సర్పంచ్ పందల దేవ సరస్వతీ దేవి విగ్రహనికి పూలమాలంకరణ చేశారు. అలాగే నెహ్రు విగ్రహనికి విశ్రాంతి ఉపాధ్యాయలు బెతా నూకరాజు నివాళులు అర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు

**చీడికాడ** : స్థానిక శాఖాగ్రంథాలయంలో




మాట్లాడుతున్న డిఇఒ చంద్రకళ

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఎంఇఒలు బొంజుబాబు, బి రమణ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి నివాళు లర్పించారు. ప్రతీ ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. లైబ్రేరియన్ జోగేశ్వరి. ఆధ్వర్యంలో బాలలకు మ్యూజికల్ చైర్ పోటీ నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గణపతి, కాంట్రాక్ట్ టీచర్ ప్రసాద్ పాల్గొన్నారు.

**మాడుగుల:** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి సర్పంచ్ కళావతి, వైస్ సర్పంచ్ శ్రీనాథ్ శ్రీనివాసరావు , మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, వైయస్సార్సీపి టౌన్ ప్రెసిడెంట్ బొమ్మశెట్టి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

**కోటవురట్ల:** స్థానిక శాఖా గ్రంథాలయంలో అప్పలనాయుడు ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు, ఎంపిఇఒకాశీ విశ్వనాథరావు, ఎస్‌టిఒ రామారావు, ఇఒపిఆర్‌డి భానోజీరావు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, నెహ్రూ జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు

**నక్కపల్లి:** మండలంలో పెదబోదుగల్లం హైస్కూలు లో గ్రంథాలయవారోత్సవాలు హెచ్‌ఎమ్. సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఈఓ నరేష్, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, పాల్గొని నెహ్రూ చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాలతో నివాళులు అర్పించారు. చిన్నారులకు గ్రామ సర్పంచ్ మున్నీషాబేగం పెన్నులు,స్వీట్‌లు అందజేశారు. మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయ శాఖలో గ్రంథాలయ అధికారి ఏ జనార్ధన ఆధ్వర్యంలో వారోత్సవాలను ప్రారంభించారు .

**గొలుగొండ :** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా చాచా నెహ్రూ, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలతో అలంకరణ చేశారు. ప్రాథమికపాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు సర్పంచ్ అప్పారావు, ఎంఇఒ సత్యనారాయణ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

**రోలుగుంట :** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వరలక్ష్మీ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంఇఒ జాన్‌ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్ నివాళులు అర్పించారు.

**ఆనందపురం :** ఆనందపురం శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ చందక లక్ష్మి ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి సర్పంచ్ చందక లక్ష్మి, వైస్ సర్పంచ్ బి.రమణమ్మ, ఎంపిటిసి సభ్యులు కొట్యాడ రమాదేవి, బి.అప్పలస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాలు వికాసానికి దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బివిఎస్.అప్పారావు, శ్రీ సాయి స్వామి వివేకానంద స్కూల్, ఆనందపురం ఎంపిపి పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

**సీతమ్మధార :** పౌర గ్రంథాలయంలో వారోత్సవాలను సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ప్రారంభించారు. పౌర గ్రంథాలయ వ్యవస్థాపక ప్రేరకులు మట్టా వరహాలు చెట్టి చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. సభలో ఆచార్య ప్రసన్నకుమార్‌చెట్టితో ఉన్న అనుబంధాన్ని వివరించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి డిఎస్.వర్మ, ఉపాధ్యక్షులు పిఎస్‌ఆర్.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

**ములగాడ :** మల్కాపురం ప్రకాష్‌నగర్‌లోని శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, గ్రంథాలయ సభ్యులు సుంకర చలపతిరావు, జికెవి.రాజు, కె.సత్తిరాజు, టి.శ్రీరామమూర్తి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

**భీమునిపట్నం :** స్థానిక శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మహేష్, మాజీ కౌన్సిలర్ ఎం.లక్ష్మణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు డి.ఈశ్వరరావు, ఎం.ఆనందరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పద్మనాభం :** పద్మనాభంలోని శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను ఎంపిపి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయానికి 10 కుర్చీలను తన సొంత నిధులతో కొనుగోలు చేసి అందించారు.

**విశాఖ కలెక్టరేట్ :** పుస్తకాలే జాతీయ సంపదని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ అభివర్ణించారు. పుస్తక పఠనంతో జ్ఞాన సంపద సాధ్యపడుతుందని అన్నారు. జగదాంబ జంక్షన్ సమీపంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తూ ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జె.బిపిన్ కుమార్ జైన్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సిహెచ్ వెంకటరావు పాల్గొన్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా టిఎస్‌ఆర్ కాంప్లెక్స్‌లో నాటకాల పుస్తకాలు, నాటకాల సాహిత్య పుస్తక ప్రదర్శనను రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి ప్రారంభించారు. ఈ ప్రదర్శన ఈ నెల 20 వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు, రంగస్థల నటీమణులు కె.విజయలక్ష్మి, హేమ పాల్గొన్నారు.

# హక్కులతో పాటు బాధ్యతలూ గుర్తుంచుకోవాలి

**ప్రజాశక్తి - ఆరిలోవ, గాజువాక :** బాలురు హక్కులతో పాటు తమ బాధ్యతలూ గుర్తించుకొని ప్రవర్తించాలని జువనైల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ కెవిఎల్.హిమబిందు, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎం.వెంటకశేషమ్మ సూచించారు. చినగదిలి, దీనదయాల్‌పురంలోని ప్రభుత్వ బాలుర ప్రత్యేక గృహంలో మంగళవారం బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ, బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు గురించి వివరించారు. గౌతు లచ్చన్న బలహీన వర్గాల ట్రస్టు సహకారంతో వెంకన్న చౌదరి ద్వారా బాలలకు టీ షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ వెంకటగిరి, బాలుర పరిశీలన గృహం పర్యవేక్షణాధికారి కె.వీరయ్య, జెజెబి సభ్యులు పి.సూర్యభాస్కరరావు, సిహెచ్.సునీత, వై.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**గాజువాక:** బాల్య వివాహాలను అరికట్టవలసిన బాధ్యత అందరిపైనా ఉందని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు అన్నారు. బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యాన బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా 65వ వార్డు పరిధి గిరిజా కాలనీలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు ఆట పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ పాత్రుడు మాట్లాడుతూ చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల వారి భవిష్యత్తును నాశనం చేసినట్టు అవుతుందన్నారు సంస్థ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ నిఖిల, కమ్యూనిటీ మొబైల్ ధనలక్ష్మి, గ్రామ పెద్దలు ప్రవీణ్, అప్పన్న, జుత్తు లక్ష్మి, ఎల్‌వి.రమణ, బాబ్జి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ హిమబిందు

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించిన కేసలి

**ప్రజాశక్తి-ఉక్కునగరం :** ఉక్కునగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కులు పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మంగళవారం జిల్లా స్థాయి అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులను విచారించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ, స్నేహ పూర్వక వాతావరణంలో విద్యనందించాలని, బాలలు హక్కులకు ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మళ్లీ ఫిర్యాదులు వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ప్రిన్సిపల్ వ్యవహార తీరుపై కమిషన్ చైర్మన్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ ఎంఆర్ఎల్.రాధ, డిఇఒ లంక చంద్రకళ, ఉప విద్యా శాఖాధికారి ఎ.గౌరీశంకర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రమేష్, సిబ్బంది బి.మమత పాల్గొన్నారు.

## గైనకాలజిస్టులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ప్రజాశక్తి-సీతమ్మధార :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లాలోని హాస్పిటల్స్, కన్సల్టేషన్ క్లినిక్స్ లో ప్రయివేటు ప్రాక్టీసు (ఎఆర్‌టి లెవెల్-1), అండర్ ఎఆర్‌టి రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం గైనకాలజిస్టులు లెవెల్ -1 రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ పి జగదీశ్వరరావు తెలిపారు. గైనకాలజిస్టులు నేషనల్ రిజిస్టర్ పోర్టల్‌లో నమోదు చేసుకుని, అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఈ నెల 18వ తేదీలోగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. రిజిస్టర్ చేయించుకోని వారందరిపై ఎఆర్‌టి రెగ్యులేషన్ యాక్ట్ -2021, రూల్స్ 2022 ప్రకారం తగు చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## వార్డు అభివృద్ధే ధ్యేయం : మంగమ్మ

**ప్రజాశక్తి-మధురవాడ :** జివిఎంసి ఏడవ వార్డు అభివృద్ధే తన ధ్యేయమని వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ పేర్కొన్నారు. వార్డు పరిధిలోని వాంబేకాలనీ ఏర్పాటుచేసిన తాగునీటి బోరును మంగళవారం ఆమె ప్రారంభించారు. అనంతరం వాంబే కాలనీ, మల్లయ్యపాలెం శ్మశాన వాటికలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, శ్మశానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లా వెంకటరావు, కానూరి అచ్యుతరావు, కొల్లి చిరంజీవి, నాగేశ్వరరావు, కిషోర్, లావణ్య, సత్యవతి, లక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కార్తీక్

**ప్రజాశక్తి -భీమునిపట్నం :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన విశాఖ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సెప్టెంబర్ 27న 14 ఏళ్ల లోపు విభాగంలో జరిగిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న స్థానిక సన్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి సిహెచ్ కార్తీక్ ప్రతిభ కనబరిచినట్లు స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు భీమిలిలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కార్తీక్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థితోపాటు పిఇటిని మంగళవారం ఆయన అభినందించారు.

## 'టిడిపి, జనసేన కలయికతో వైసిపిలో వణుకు'

**ప్రజాశక్తి -భీమునిపట్నం :** టిడిపి, జనసేన కలయికతో వైసిపిలో వణుకు మొదలైందని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ పంచకర్ల సందీప్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఇరు పార్టీల నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ, వైసిపి అరాచక పాలనకు వ్యతిరేకంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఉమ్మడిగా రూపొందించిన మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కె.బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మండల అధ్యక్షులు డిఎన్.రాజు, తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద, జివిఎంసి 4వ వార్డు అధ్యక్షులు పాసి నరసింగరావు, జనసేన నాయకులు ఎన్.నర్సినాయుడు, పి.భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కుసులవాడలో గడపగడపకు మన ప్రభుత్వం

**ప్రజాశక్తి -ఆనందపురం :** ఆనందపురం మండలం కుసులవాడలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుసులవాడ సచివాలయం పరిధిలో సంక్షేమానికి రూ.17.86 కోట్లు, అభివృద్ధికి రూ.2.73 కోట్లు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బంక సత్యం, జడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, నాయకులు మజ్జి వెంకటరావు, పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ,బంక శ్రీను, మహంతి వెంకటలక్ష్మి, శివాజీ, అప్పలనాయుడు, తోమురోతు లక్ష్మి, సత్యం పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం కానివ్వం

**ప్రజాశక్తి -మాధవధార :** విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేట్‌పరం కానివ్వబోమని హార్బర్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కళింగనగర్‌లోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తే కార్మికులంతా కుటుంబాలతో రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్‌దారులకు మోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పిఎస్.ప్రకాశరావు, కోశాధికారి అన్నెపు నారాయణరావు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

## 'ఉత్తరం'లో గ్రీవెన్స్

**ప్రజాశక్తి-సీతమ్మధార :** ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వచ్చి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటింకి సంబంధించి అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఓటర్ల నమోదుపై దృష్టి : ఆడారి

**ప్రజాశక్తి -కరాస:** ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి సారించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సూచించారు. జివిఎంసి 52వ వార్డు పరిధి మర్రిపాలెం ఉడా లే-అవుట్‌లోని పార్టీ కార్యాలయంలో 57వ వార్డు పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జివిఎంసి కో-ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరావు, కార్పొరేటర్ ముర్రువాణి నానాజీ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ, కొత్త ఓటర్ల నమోదు, దొంగ ఓట్ల తొలగింపు, డబల్ ఎంట్రీలను గుర్తించాలని చెప్పారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, నాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సచివాలయ కన్వీనర్లు, వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి -గోపాలపట్నం :** జివిఎంసి 89వ వార్డు పరిధిలోని వివిధ కాలనీలో పలు అభివృద్ధి పనులకు పశ్చిమ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ శంకుస్థాపనలు చేశారు. సంతోష్‌నగర్‌లో రూ.19.8 లక్షలతో సామాజిక భవనానికి, రూ.18.15 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయినేజీలకు, డిఆర్.నగర్‌లో రూ.9 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రెయినేజీ, అప్పలనరసయ్య నగర కాలనీలో రూ.19.9 లక్షలతో సామాజిక భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి, రూ.5 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రెయినేజీ, నాగేంద్ర కాలనీలో రూ.20 లక్షలతో ముస్లిం సామాజిక భవనానికి, రూ.19.5 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒకపక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెహరా భాస్కరరావు, ఐతంశెట్టి గోపి, గవర నాయుడు, ఆళ్ల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహంపై అవగాహన




అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మురళీమోహన్

**ప్రజాశక్తి-విశాఖపట్నం, మధురవాడ :** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెద జాలరిపేట అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్‌లో ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ సౌత్ జోన్ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ ఎంవివి.మురళీమోహన్ ఆధ్వర్యాన సుగర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. వివిధ దశలలో రక్తంలో చక్కెర గణాంకాలు, సాధారణ విలువల గురించి డాక్టర్ మురళీమోహన్ వివరించారు. మూత్రపిండాలు, గుండె, నాడీ వ్యవస్థ, కళ్లు, రక్త ప్రసరణ వ్యవస్థ తదితరాలపై మధుమేహం ప్రభావం చూపుతుందని తెలిపారు. తరచుగా మూత్రవిసర్జన, అధిక దాహం, విపరీతమైన ఆకలి, బలహీనత, అలసట, మసకబారిన చూపు, చర్మం దురద, చర్మ వ్యాధుల పెరుగుదల వంటివి మధుమేహానికి సంకేతాలని వివరించారు.

సుగర్ నియంత్రణకు భోజనాన్ని తక్కువ మోతాదులో తీసుకోవడం, గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలని, ఇన్సులిన్ నిరోధకతను పెంచే ధూమపానం మానేయాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

**మధురవాడ :** ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సంసదర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల, ఆసుపత్రి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్, పారామెడికల్ సైన్స్ విభాగాల ఆధ్వర్యాన మంగళవారం మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవన శైలి మధుమేహ వ్యాధి కేసులు పెరగడానికి కారణమన్నారు. ప్రతి ఒక్కరికీ వైద్యం అందాలన్న నినాదంతో ఈ ఏడాది మధుమేహ వ్యాధి నివారణ దినం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గీతం ప్రాంగణంలో నిర్వహిస్తున్న అవగాహన ఆరోగ్య ర్యాలీలో జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిమ్‌సర్ ఆసుపత్రి ఆవరణలో మధుమేహ వ్యాధి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 500 మందికి ఉచితంగా మధుమేహ వ్యాధి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్య విద్యార్థి విభాగం అధిపతి డాక్టర్ చైతన్య, గీతం నర్సింగ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, జిమ్‌సర్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివిజి రాజు వర్ధంతి

**ప్రజాశక్తి-సింహాచలం:** సింహాచల దేవస్థానం అనువంశిక ధర్మకర్త కీర్తిశేషులు పివిజి రాజు 28వ వర్ధంతిని కృష్ణాపురం గోశాల వద్ద ఘనంగా నిర్వహించారు. పివిజి రాజు విగ్రహానికి సింహాచల దేవస్థానం ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దినేష్ రాజు, ఇంజినీరింగ్ అధికారులు శ్రీనివాసరాజు, రాంబాబు, సూపరింటెండెంట్ సునీల్ హరిరాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యుమోనియోను గుర్తించి చికిత్స పొందాలి

**ప్రజాశక్తి-సీతమ్మధార :** న్యుమోనియో వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స పొందాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పి.జగదీశ్వరరావు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్ జగదీశ్వరరావు సమక్షంలో ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమాదేవి ఆధ్వర్యాన సాన్స్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఒ జగదీశ్వరరావు మాట్లాడుతూ, సాన్స్ ప్రోగ్రాం ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి ఆరోగ్య కేంద్రములోనూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం, నీరు తాగలేకపోవడం, ఆహారం తినలేకపోవడం, శ్వాస తీసుకొనే సమయంలో గురక రావడం, నీరసంగా, మత్తుగా ఉండడం తదితర లక్షణాలు కనిపిస్తే న్యూమోనియోగా భావించి పిల్లలను వెంటనే ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి చికిత్స పొందాలని సూచించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎస్.జీవనరాణి మాట్లాడుతూ, పిల్లలకు సంపూర్ణ, సమయానుకూలంగా టీకాలు ఇప్పించాలని సూచించారు. ఇంట్లో పొగ లేకుండా కిటికీలను తెరిచి ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి బి.నాగేశ్వరరావు, డాక్టర్ జగదీష్ ప్రసాద్, మనోరమ, బి.నాగభూషణం పాల్గొన్నారు.

# ప్రజా రక్షణ భేరికి తరలివెళ్లిన సిపిఎం శ్రేణులు



విశాఖ రైల్వే స్టేషన్ వద్ద సిపిఎం నేతలు, కార్యకర్తలు, విశాఖ వాసులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్
విజయవాడలో నిర్వహిస్తున్న సిపిఎం ప్రజారక్షణ భేరి కార్యక్రమానికి విశాఖపట్నం నుంచి రత్నాచల్ ఎక్స్‌ప్రెస్, విశాఖ స్పెషల్, ఎపి ఎక్స్‌ప్రెస్, ఎల్‌టిటి, కోరమండల్, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లకు వేలాదిమంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మణి, బి.వెంకటరావు, డి.అప్పలరాజు నాయకత్వంలో మంగళవారం పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్ళిన సందర్భంగా సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్‌లు వీడ్కోలు పలికారు. అలాగే ప్రజా రక్షణ భేరి సభకు విశాఖపట్నం నుంచి విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో 300 బైకులతో 600 మంది కూర్మన్నపాలెం కూడలిలోని ఉక్కు దీక్షా శిబిరం నుంచి తరలివెళ్లినట్లు చెప్పారు.

**అనకాపల్లి :** అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజా రక్షణ భేరి పేరుతో సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 15న బుధవారం విజయవాడలో జరుగు భారీ బహిరంగ సభకు ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. జిల్లా నుంచి మంగళవారం బయలుదేరి వెలుతున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో సందడి వాతావరణం నెలకొంది. వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ శంకర్రావు, గంటా శ్రీరామ్, అల్లు రాజు, చలపతి దగ్గరుండి ట్రైన్ ఎక్కించారు.

**అచ్యుతాపురం :** విజయవాడలో బుధవారం జరిగే సిపిఎం బహిరంగ సభకు అచ్యుతాపురం మండలం నుంచి పార్టీ నాయకులు అభిమానులు బయలుదేరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మండల నాయకులు ఆర్.రాము, కర్రి అప్పారావు, ఎస్.రాము నాయుడు, కసుమ నాయుడు, బి.రామ్‌కుమార్, కే.బాబురావు, కె రామకృష్ణ వెళ్లారు.

**ప్రజా రక్షణ భేరిపై ప్రచారం**

**పరవాడ :** పరవాడ సినిమా హాల్ జంక్షన్‌లో మంగళవారం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పి మాణిక్యం, కె.నాయుడు, జి. శ్రీను పాల్గొన్నారు.



అనకాపల్లి రైల్వే స్టేషన్ వద్ద జిల్లా కార్యకర్తలు, ప్రజలు

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించాలి

**- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**

ప్రజాశక్తి-అనకాపల్లి
వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి జనవరి 26వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రాధాన్యతలు, వాటి వల్ల కలిగే లాభాలు, ఇప్పటివరకు ఎందరు లబ్ధి పొందారనే అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. సంక్షేమ పథకాల బోర్డులను గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో ఆవిష్కరించాలన్నారు. కుల గణన, విశ్వ కర్మ యోజన పథకంలో దరఖాస్తులను గూర్చి అందరికీ అవగాహన కలిగించాలని సూచించారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, జిఎస్‌డబ్ల్యుఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, సిపిఓ జి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎ.హేమంత్, డ్వామా పిడి ఈ.సందీప్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి వేణుగోపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


డిసిసి అధ్యక్షుడు శ్రీనివాసరావును సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

### కాంగ్రెస్ పటిష్టతకు కృషి

**ప్రజాశక్తి-అనకాపల్లి :** అనకాపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అంకితమవుతామని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు అన్నారు. అనకాపల్లి డిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకున్న బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్థాయి మండల స్థాయి కమిటీలు వేసి పార్టీని అభివృద్ధి పరచేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఏపీసీసీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ రుత్తల శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ యువకుడు, రాజకీయ నేపథ్యం ఉన్న బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. పీసీసీ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, పీసీసీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### 17న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

**ప్రజాశక్తి-కశింకోట :** విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కశింకోట ఏపీఈపిడిసిఎల్ డివిజన్ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 17న ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన జరుగు ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతంలో ఏమైనా అపరిష్కృత విద్యుత్ సమస్యలు ఉంటే వినియోగదారులు తెలియజేయాలని కోరారు.

### బాలల హక్కులపై పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-అనకాపల్లి :** ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ, ఏపీ క్రాఫ్ చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ రూపొందించిన పోస్టర్‌ను ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్‌టిఈ ఫోరం కన్వనర్ అండ్ సిఎసిఐ రీజనల్ కన్వీనర్ ఎం నాగేశ్వరావు, డాక్టర్ విష్ణుమూర్తి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### నేడు పరవాడలో 'జగనన్నకు చెబుదాం'

**ప్రజాశక్తి- అనకాపల్లి :** పరవాడ మండల కేంద్రంలో బుధవారం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కు నేరుగా తెలియపరచుకోవలసినదిగా కోరారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న దిలీప్‌కుమార్, సూరిబాబు

**ప్రజాశక్తి-అనకాపల్లి :** మండలంలోని తుమ్మపాల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ సొంత నిధులతో నోట్స్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, సర్పంచ్ తట్ట పెట్టయ్య నాయుడు, వైసిపి నాయకులు మందపాటి జానకిరామరాజు, పెద్దిశెట్టి గోవింద్, జాజుల రమేష్, వైస్ ఎంపీపీ విల్లూరి చంద్రశేఖర్ కుమారి, ఎంపీటీసీలు పంచదార్ల కన్నారావు, పన్నీరు వెంకటలక్ష్మి, వద్దాది భారతీఅశోక్, దంతులూరి కళ్యాణ్ చక్రవర్తి, పడాల గణపతి, వైస్ సర్పంచ్ చదరం చిన్న, స్కూల్ కమిటీ చైర్మన్ గొంతిన శ్రీను, దాడి కుమార్ పాల్గొన్నారు.

**కంపాస్ బాక్స్‌లు పంపిణీ**

**అనకాపల్లి :** పట్టణంలోని భీమునిగుమ్మం, మండలంలోని సీతానగరం పాఠశాలల్లో విద్యార్థులకు నెహ్రూ జయంతి సందర్భంగా వైసిపి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్ మంగళవారం తన సొంత నిధులతో కంపాస్ బాక్సులు, బిస్కెట్ ప్యాకెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీతానగరం సర్పంచ్ సుంకర చంటి, బొడ్డపాటి చినరాజారావు, వెంకుపాలెం ఉప సర్పంచ్ దాడి గణేష్, ఇంటి త్రినాధ్, మొల్లి రమణబాబు, తంగేటి జగదీష్, కుంచంగి సత్యారావు, నంబారు రమణ, వామాల కాశీ, కటారి దేముడు, ఆళ్ల ప్రవీణ్, సంపంగి కనకరావు, కొణతాల సత్యనారాయణ, మైలపల్లి నాగేశ్వరరావు, పందిరి దయాళ్ళరాజ్, డీవీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, పాఠశాలల హెచ్ఎంలు రాజ్యలక్ష్మి, నర్సింగరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


కంపాస్ బాక్స్‌లు అందుకున్న విద్యార్థులతో రత్నాకర్

## వైసిపి పాలనపై ప్రజా పోరాటం

**ప్రజాశక్తి-అచ్యుతాపురం :** వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటం చేస్తామని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్ అన్నారు. అచ్యుతాపురం ఎస్‌కెఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం టిడిపి జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగజగదీష్ మాట్లాడుతూ వర్షాలు లేక సాగునీటి సమస్యతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఓటర్ జాబితాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన కలయికతో 50వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు, మాజీ జెడ్పీ చైర్పర్సన్ లాలం భవాని, మాజీ జెడ్పిటిసి సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు రాజాన రమేష్ కుమార్, జనపరెడ్డి నర్సింగరావు, ఆడారి మంజు, జనసేన నాయకులు బి రాందాసు, టెక్కలి పరశురాము, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు టిడిపి, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం**

**అనకాపల్లి :** అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పరుచూరి భాస్కర్‌రావు తెలిపారు. పట్టణంలోని ఉప్పల చంద్ర శేఖర్ కళ్యాణ మండపంలో జరిగే ఆత్మీయ సమావేశంలో 500 మంది ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఇరు పార్టీల నాయకులు మాధంశెట్టి నీల బాబు, పచ్చికూర రాము, ఆళ్ళ రామచంద్రరావు, సబ్బవరపు గణేష్, సురి సతీష్ కుమార్, మంగా ఈశ్వర్, బుద్ధిరెడ్డి చిన్నా, పావాడ సన్యాసి రావు, పల్లెల గణేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అచ్యుతాపురం
మండలంలోని హరిపాలెం జెడ్పి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఏ.కుషన్‌భాస్కర్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీలో 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన అండర్-14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో కుషన్ భాస్కర్ తన ప్రతిభను చూపి బంగారు పతకాన్ని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు ధర్మిరెడ్డి రాజు తెలిపారు. ఈ సందర్భంగా కుషన్ భాస్కర్‌ను హెచ్ఎం, పిఇటి, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యురాలు, స్కూల్ కమిటీ అధ్యక్షులు, గ్రామస్తులు అభినందించారు.

**జన్నవరం విద్యార్థినికి ద్వితీయ స్థానం...**

**చోడవరం :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యాన అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో మండలంలోని జన్నవరం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని నిట్టా చంద్రకళ ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానం సాధించింది. చంద్రకళతో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, త్రో బాల్ క్రీడలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తరుణ్, రఘు, సుగంధి మేఘన తదితర విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్ రావు, హెచ్ఎం వి.వి.కె. పద్మావతి, ఎస్. ప్రభాకర్, సర్పంచ్ కోసం సన్యాసిరావు, చైర్మన్ ముచ్చకర్ల రమేష్ గ్రామ పెద్దలు, అభినందించారు.

**తైక్వాండోలో బంగారు పతకం...**

**యలమంచిలి :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యానఈ నెల 9 నుంచి 11 వరకు కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగిన అండర్ 17 రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో యలమంచిలికి చెందిన తైక్వాండో క్రీడాకారుడు మోహిత్ బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్య అకాడమీకి చెందిన మోహిత్ రాణించి జాతీయ స్థాయికి ఎదగడం పట్ల స్థానిక ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపు గుప్తా, తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అచ్యుతరెడ్డి, ఉపాధ్యక్షులు అచ్చం నాయుడు అభినందనలు తెలిపారు.

**రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో...**

**ప్రజాశక్తి- కశింకోట :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యాన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన నిమిత్తం వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ సహకారంతో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో అనకాపల్లి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. కశింకోట డిపిఎన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.దిలీప్, జి. బాలగోపాల్ విజయం సాధించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త సంచాలకులు మంజుల, యునిసెఫ్ ప్రతినిధి శ్రీలత చేతుల మీదుగా 8 వేలు నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. తెలుగు ఉపాధ్యాయుడు రామారావు నేతృత్వంలో విజయం సాధించిన విద్యార్థులను మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఎం.ఆర్.వి అప్పారావు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కె.మేరీ సుజాత పిల్లలను అభినందించారు.

# నిరసన శిబిరం తొలగింపు

## పోలీసులు, రెవెన్యూ అధికారుల తీరుపై బాధితుల ఆగ్రహం



పోలీసు, రెవెన్యూ అధికారులను నిలదీస్తున్న బాధితులు

ప్రజాశక్తి-రాంబిల్లి

మండలంలోని పెద్ద కలవలపల్లి గ్రామంలో రైతులకు సమాచారం ఇవ్వకుండా జిరాయితీ భూముల్లో డిఆర్‌డిఓ వారు ప్రహరీ నిర్మాణం చేయడాన్ని నిరసిస్తూ కొన్ని రోజులుగా బాధితులు గుడి వద్ద టెంట్ వేసుకుని చేపడుతున్న నిరసనపై పోలీసులు, రెవెన్యూ అధికారులు విరుచుకుపడ్డారు. వారి నిరసన శిబిరాన్ని మంగళవారం పోలీసుల, రెవెన్యూ అధికారులు తొలగించారు. 15 రోజుల క్రితం గోడ నిర్మాణ పనులను బాధిత రైతులు, మహిళలు అడ్డుకొని, నిరసన కార్యక్రమం చేపట్టగా, మండల రెవెన్యూ అధికారులు, రాంబిల్లి పోలీసులు సర్వే చేశాకే గోడ కడతారని చెప్పారు. కాని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న శిబిరాన్ని మంగళవారం బలవంతంగా టెంట్‌ను లాగిపడేయడంపై మహిళలు మండిపడ్డారు. పోలీసులు, రెవెన్యూ అధికారులతో వాగ్వివాదం చేశారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే ఇలా చేస్తే తమ సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని నిలదీశారు. టెంట్ తీసి వేసినా, తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఇక్కడే కూర్చుంటామని నిరసనకారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రావి మణి, రావి వరహాలమ్మ, రావి అంజమ్మ, సేనాపతి నాగేశ్వరి, రావి శేషమ్మ, రావి చెల్లయమ్మ, రావి దుర్గమ్మ పాల్గొన్నారు.

## సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : రైతులకు సాగునీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు ధర్మశ్రీ, ప్రభుత్వం విఫలమైనట్లు జనసేన చోడవరం నియోజకవర్గం ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు ఆరోపించారు. మండలంలోని మంగళాపురంలో గ్రోయిన్‌ను జనసేన నాయకులు మంగళవారం పరిశీలించారు. స్థానిక రైతులతో కలిపి ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళాపురం గ్రోయిన్ నిర్మిస్తామని ఎమ్మెల్యే ధర్మశ్రీ మోసం చేశారని, కస్పా గ్రోయిన్ సైతం లేపి భూషష్టంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డిఎస్ నాయుడు, తుమ్మపాల రమేష్, గూనూరు మూలునాయుడు, బలిజ మహారాజు, కశింకోట మాణిక్యం, యడ్ల రామ్మూర్తి, దొండా సాయి, పరవాడ దొరబాబు, బుదిరెడ్ల అరుణ్, కొల్లిమళ్ల నాగేష్, రేణం చినబాబు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు పైలా విరాళం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని ఏ కోడూరు శివారు పోడుగుపాలెం గ్రామంలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు రూ.5000 విరాళం అందజేశారు. కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పైలా పాల్గొన్నారు. అనంతరం పైలాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి కుమార్, సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, నాయకులు లెక్కల మల్లేశ్వరరావు, లెక్కల ముత్యాలనాయుడు, దొగ్గ దేముడు నాయుడు, దొగ్గ అచ్చింనాయుడు, దొగ్గ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టాలని ఇన్చార్జి ఎంపిడివో ప్రసాద్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపిడివో సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, పాఠశాలల హెల్త్ అంబాసిడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న 10 నుండి 19 సంవత్సరాలలోపు విద్యార్థులకు ప్రతిరోజు రెండు పింక్ టాబ్లెట్లు అందించాలని, వారానికి ఐదు కోడి గుడ్లు, బెల్లం చిక్కిలు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, ఎంఈఓలు సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

## సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం సరికాదు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల సమస్యలు పరిష్కారం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని, మరల పునరావృతం కాకుండా తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పిటిసి, కర్రి సత్యం ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. గత సమావేశం చెప్పిన సమస్యలకు అధికారులు స్పందించకపోవడం ఏమిటని సభ్యులు కొంతమంది ప్రశ్నించడంతో ఎంపీపీ పైవిధంగా స్పందించారు. ఈ సమావేశంలో సుమారు 21 శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సర్పంచ్‌లు బూరె బాబురావు, చింతల వెంకటరమణ, దాడి జగన్, రొంగలి వెంకటరావు, ఆదిరెడ్డి వరలక్ష్మి పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సిహెచ్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజాంలో 'పల్లెనిద్ర'

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం గ్రామంలో సోమవారం రాత్రి వైసిపి నాయకులు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి దొండ రాంబాబు, వైసిపి నాయకులు జోగా కొండబాబు, స్థానిక సర్పంచ్ మరిసా నాని, దాకారపు నాగరాజు, వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణ మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుణ్యగిరి నాయుడు గొల్లవిల్లి సత్యనారాయణ, లక్కరాజు ప్రభాకర్ పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న వైసిపి నాయకులు

# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన మంగళవారం అనకాపల్లి ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చౌక్‌లో నెహ్రు విగ్రహానికి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బోయిన భానుమూర్తి యాదవ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్అర్ నాయుడు, కాళ్ళ సత్యనారాయణ (ఏడు కొండలు), సేనాపతి ఈశ్వర్‌రావు (రాజు), కె వి మాణిక్యం, గణపతి, మాడేపు నాయుడు, వాయిబోయిన రాజు పాల్గొన్నారు.

**అచ్యుతాపురం :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తిమ్మరాజుపేట గ్రామంలో ఎలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ సభ్యుడు తనకాల అనంతరావు ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. నెహ్రూ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంవిఆర్ రాహుల్ పూలమాల వసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పాలనలో చేపట్టిన పలు ప్రాజెక్టుల గురించి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసెట్టి పెంటారావు, ఎల్లపు రాము ,శరగడం జోగినాయుడు, శర గడం రాము, శ్రీను, నాగు తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగులకు బియ్యం పంపిణీ

**అచ్యుతాపురం :** దేశ తొలి ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని గొర్లి ధర్మవరం గ్రామంలో వికలాంగులకు, నిరుపేదలకు వైసిపి నాయకుడు వెంకటపతి రాజు లోటస్ రాజు చేతుల మీదుగా బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల నాగేశ్వరరావు గొర్లె అప్పలరాజు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్

## కార్తీక మాసోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం కోటవీధి భోగలింగేశ్వర స్వామి ఆలయం కార్తీక మాస కరపత్రాన్ని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతుల మీదుగా ఆయన స్వగృహంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ సర్వకామధాంభ అమ్మవారి శరన్నవరాత్రులు చక్కగా నిర్వహించారని కమిటీని కోరారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, ధర్మకర్తలు కొణతాల కృష్ణం రాజు, కంద్రెగుల రాము, వాసుపల్లి తాతయ్యలు, కొణతాల త్రినాధరావు, మెలిపాక ఈశ్వరరావు పాల్గొన్నారు.

## 'విద్యా దీవెన'కు జాయింట్ అకౌంట్ తెరవాలి

ప్రజాశక్తి- దేవరాపల్లి : జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకం 4వ విడత విడుదల కోసం 2022-23 విద్యా సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థి తమ తల్లి/తండ్రితో కలిసి జాయింట్ అకౌంటు తెరవాలని సాంఘిక సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ ఆఫీసర్ పి.గంగు నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బ్యాలెన్స్ ఖాతాతో ఉమ్మడి ఖాతాను తెరవడం కోసం తల్లి, విద్యార్థి 3 పాస్‌పోర్ట్ ఫోటోలు, వారి ఆధార్ కార్డులు, విద్యార్థి ఐడి కార్డ్ (కాలేజీ ఐడి), పుట్టిన తేదీ లేదా10వ మార్కుల జాబితా ఉండాలని సూచించారు. ఎస్సీ విద్యార్థులకు, చివరి సంవత్సరం విద్యార్థులకు జాయింట్ ఖాతా అవసరం లేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఖాతాలో ఎలాంటి డెబిట్ కార్డ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉండకూడదన్నారు. జాయింట్ అకౌంట్ పూర్తయిన తర్వాత విద్యార్థులు సచివాలయంలో తమ ఖాతా వివరాలను సమర్పించాలని, వివరాల కోసం సంబంధిత సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని కోరారు. ఆయన వెంట ఏ.కోడూరు వార్డెన్ డి.రమేష్ ఉన్నారు.

## కులగణన పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి -వడ్డాది : రాష్ట్రంలో ఈనెల 27 నుండి ప్రభుత్వం చేపడుతున్న కులగణన కార్యక్రమం అన్ని వర్గాల వారు హర్షించే విధంగా ఉందని రాష్ట్ర గాండ్ల తెలుకుల కార్పొరేషన్ డైరెక్టర్ చిత్రాడ జగదీష్ అన్నారు. మంగళవారం ఆయన వడ్డాదిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కులగణన చేసే సమయంలో ప్రభుత్వం తమ తెలికుల కులంను గాండ్ల తెలుకుల కులంగా నమోదు చేయాలని కోరారు. ప్రభుత్వ లెక్కలలో ఇప్పటివరకు 1,50,000 మాత్రమే గాండ్ల తెలుకుల ఉన్నట్లు చూపిస్తున్నారని, వాస్తవ పరిస్థితిలో తమ కులస్తులు సుమారు 15 లక్షల వరకు ఉంటారని తెలిపారు. కుల గణన పారదర్శకంగా చేపడితే వాస్తవ సంఖ్య వెలుగులోకి వస్తుందన్నారు.

# పలుచోట్ల 'ఏపికి జగన్ ఎందుకు కావాలి'



కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి ఉత్తర సమన్వయకర్త కెకె.రాజు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత ఆధ్వర్యాన ఆరిలోవ కాలనీ ఎస్‌కెఎంఎల్ నగర్‌లో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, ఎంపీ ఎంవివి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాల బోర్డును సచివాలయ పరిధిలో ప్రదర్శించారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు డైరెక్టర్ వనం వరలక్ష్మి, వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు, వైసిపి నాయకులు విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

**సీతమ్మధార :** జివిఎంసి 44వ వార్డు పరిధి ఎంటిసి పాలెం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమాన్ని వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యాన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు హాజరై మాట్లాడారు. సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు వివరాలతో కూడిన బోర్డును ప్రారంభించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బలుసు జగదీష్, ఆళ్ల శివ గణేష్, హబీబ్, హీరా, ముస్తఫా, బసీర్, జ్యోతి, సీతారాములు, సుధాకర్ రెడ్డి, ప్రసాద్, పి.గోపి, ఎం.గోపి పాల్గొన్నారు.

**నర్సీపట్నం టౌన్ :** ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. మంగళవారం మున్సిపాలిటీలోని 15వ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ ప్రగతి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, వార్డు ఇన్‌చార్జ్ మురళీకృష్ణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**కోటవురట్ల :** మండలంలోని అన్నవరం సచివాలయంలో మంగళవారం స్థానిక సర్పంచ్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఏపికి జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా గ్రామంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఆవిష్కరించారు, కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, ఎంపిడిఓ కాశీ విశ్వనాథరావు, ఎంపిటిసి ఎర్రన్నాయుడు, కార్యదర్శి స్వామినాయుడు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కశింకోట :** మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో ఏపికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపిపి కలగా లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మలసాల కిషోర్, కలగా గున్నయ్యనాయుడు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస్‌రావు, నమ్మి మీనా గణేష్, సర్పంచ్ మంత్రి జయ రంజని బెంజిమెన్ పాల్గొన్నారు.

**అచ్యుతాపురం :** వైసీపీ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని వైసిపి మండల శాఖ అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు అన్నారు. మండలంలోని దుప్పుతూరు సచివాలయంలో మంగళవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు రాంబాబు, నర్మాల కుమార్, అచ్చుతాపురం గ్రామ సర్పంచ్ కె విమల నాయుడు, వైసిపి నాయకులు కోన బుజ్జి, పి వాసు రాజు, జి అశ్విని నూకరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, పరిపాలన అధికారి డి కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం




నర్సీపట్నంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన ర్యాలీ

**భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం మంగళవారం అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల నెహ్రూ చిత్ర పటాలు, విగ్రహాలను పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

**నర్సీపట్నం టౌన్** : పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, నర్సీపట్నం శాఖ గ్రంథాలయం సంయుక్తంగావిద్యార్థులతో స్థానిక ఐదు రోడ్ల జంక్షన్ నెహ్రూ ఫొటోలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తాను రాసిన డిస్కవరీ ఆఫ్ ఇండియా పుస్తకంలో సైంటిఫిక్ టెంపర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. బాగా చదువుకున్న వారు కూడా ఈనాడు మూఢ నమ్మకాలకు, అశాస్త్రీయ భావాలకు లోనై జీవితాలను దు:ఖమయం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. దేశాభివృద్ధికి సైన్సు కీలకం అని గ్రహించిన నెహ్రూ రాజకీయాలకతీతంగా సైంటిస్టులను, ప్రముఖ ఇంజనీర్లను, మేధావులను తన మంత్రివర్గంలో చేర్చుకుని దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.జనవిజ్ఞాన వేదిక నవంబర్ 7 నుండి 2024 ఫిబ్రవరి 28 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సైంటిఫిక్ టెంపర్ క్యాంపెయిన్‌లో విద్యార్థులందరూ పాల్గొనాలని కోరారు. ఈ విశ్రాంత అధ్యాపకులు జెట్టి ఎల్లమంద, విశ్రాంత సీనియర్ లైబ్రేరియన్ జి.మురళీకృష్ణ, లైబ్రేరియన్ దమయంతి, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

**కోటవురట్ల:** స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కొండబాబు ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారుకళాశాల మాజీ ఛైర్మన్ రాంబాబు రాజు హాజరై వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

**కొత్తకోట:** కొత్తకోట పెంటపాటి సూర్యారావు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ సభ్యులు . ఆర్థిక సాయంతో సుమారు రూ.4 వేలు విలువైన నోటు పుస్తకాలు ఆరవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ అడ్డూరు అప్పలకొండ, హెచ్ఎం కుసుమంచి నాగేశ్వరరావు మాజీ ఉపసర్పంచ్ కె.గున్నాజీ, వాసవి క్లబ్ అధ్యక్షులు కేదారిశెట్టి రమేష్, పాఠశాల స్థల దాత కుటుంబ సభ్యులు పెంటపాటి అశోక్, దిలీప్, వాసవి క్లబ్ సభ్యులు వాసుపాల్గొన్నారు.

**నర్సీపట్నం టౌన్** : స్థానిక జెడిపిహెచ్ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ కిట్ జామెట్రీ బాక్సులు అల్లాడ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు.కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి, స్కూల్ పూర్వ విద్యార్థి అల్లాడ సురేష్ పూడి చక్రవర్తి, బంటు ప్రసాద్, సూర్యనారాయణ, పాల్గొన్నారు

**పాయకరావుపేట** : స్థానిక శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రిన్సిపల్ పి మాణిక్యాలరావు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు భారత తొలిప్రధాని నెహ్రూ సేవలను కొనియాడారు. చాచా నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గోపీనాథ్, అకడమిక్ కోఆర్డినేటర్ వెంకటరమణ, డీన్ విజయ్, సి.బ్యాచ్ ఇన్చార్జ్ లోవేష్, ఎ.ఐ విజయ్, ప్రైమరీ ఇన్‌ఛార్జిలు వేణిప్రియ, కల్పన, ప్రీప్రైమరీ ఇన్చార్జి గౌరి, పిఇటిలు గణేష్, సువర్ణరాజు పాల్గొన్నారు.

**నక్కపల్లి:** మాజీ ప్రధాని నెహ్రూ జయంతి, చిల్డ్రన్స్ డే సందర్భంగా మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో మూడు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు కాంగ్రెస్ నాయకులు మేడేటి శంకర్ పలకలు, పెన్సిల్స్ ,చాక్లెట్లను అందజేశారు కార్యక్రమంలో ఎంఎస్ సత్యనారాయణ, చింతకాయల సింహాద్రి, నీలి అశోక్ , గంగిశెట్టి గణేష్ ,అంగన్వాడి టీచర్స్ పిక్కి పైడితల్లి, కుందేటి కాశీ తల్లి, సుజాత పాల్గొన్నారు.

**గొలుగొండ** : మండలంలోని చోద్యం, ఏఎల్‌పురం, గొలుగొండ గ్రామాల్లో నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా నెహ్రూ జీవిత చరిత్రపై కేజీబీవీ, జిల్లా పరిషత్ హైస్కూల్, గొలుగొండ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

**దేవరాపల్లి** : మండలంలోని కాశీపురం జెడ్‌పి హైస్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో అలరించారు. నెహ్రూ జీవిత చరిత్రను తెలిపే ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో అనర్గళంగా ప్రసంగించారు. నృత్యాలు, చిత్రలేఖన ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పిబిటి సుందరి, ఉపాధ్యాయులు, రాంబాబు, సుజాత పాల్గొన్నారు.

**పరవాడ** : మండలంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా స్కూల్ నాయకులు హెడ్ బాయ్ వి.కార్తీక్, హెడ్ గర్ల్ దేశముఖ్ వీరం, హౌస్ కెప్టెన్ చార్మిత, హౌస్ కెప్టెన్ ధార్మిక శాంతా, హౌస్ కెప్టెన్ ధ్రువన్ కరుణ, హౌస్ కెప్టెన్ సరయుల పర్యవేక్షణలో హౌస్‌లు వారీగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఆట, పాటలతో కేరింతలు కొట్టారు. వివిధ వేషధారణలతో చిన్నారులు అలరించారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎన్. సీతలక్ష్మి, సీఈఓ కె.నిశంత్ బహుమతులు ప్రదానం చేశారు.

**సబ్బవరం** : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్ తిరుపతిరావు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**అనకాపల్లి** : స్థానిక డైట్ కళాశాలలో బాలల దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.సుధీర్ కుమార్, వాలంటీర్లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

**కె.కోటపాడు** : స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఎంఈఓ కూనిరెడ్డి సత్యనారాయణ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, ఆర్మీ జవాన్లు, పోలీసులు, డాక్టర్లు, ఝాన్సీ లక్ష్మీబాయి వేష ధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. చిన్నారులకు గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాశీం ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 డివిడి.ప్రసాద్, విద్యా సంస్థల మహిళా డైరెక్టర్ నూర్జహాన్, ఉపాధ్యాయులు సుమతి, పద్మిని, శ్రావణి, హేమ, సమర్పణ, సరోజ, ధనలక్ష్మి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

**వడ్డాది** : బుచ్చయ్యపేట మండలం వడ్డాది మెయిన్ హైస్కూలు, కెజిబివి పాటశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు వారి తల్లులకు పాదాభివందనం, పాదపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టీవీ శేషగిరిరావు, ప్రత్యేక అధికారి కోసూరి అన్నపూర్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**మునగపాక రూరల్** : మండలంలోని వాడ్రాపల్లి జెడ్పీ స్కూల్లో జరిగిన బాలల దినోత్సవంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.రత్నరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కశింకోట** : కశింకోట సెయింట్ జాన్స్ స్కూల్‌లో జరిగిన బాలల దినోత్సవం కార్యక్రమంలో ఎన్‌సిసి లెఫ్టనెంట్ కల్నల్ టివి ఆంధోని, స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబెల్ కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు. పల్లపు సోమవారం గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. కర్రి దుర్గి నాయుడు, జెర్రిపోతల నూకినాయుడు, నారిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

**సీతమ్మధార** : జివిఎంసి 24వ వార్డు పరిధి నక్కవానిపాలెం శివాలయం పక్కన ఉన్న జివిఎంసి ప్రైమరీ స్కూల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ మురళీ కృష్ణారెడ్డి, హెచ్ఎం పూర్ణచందరావు, నాయకులు రామిరెడ్డి, సీతాకుమారి, బాబీ, గురు, చిన్న, దిలీప్, చలపతి, ప్రకాష్, కృష్ణారెడ్డి, అప్పలరెడ్డి, రమేష్, జమున, దేవి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

**తగరపువలస** : సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రిలో డాక్టర్ ప్రతిమాదేవి ఆధ్వర్యాన చిన్న పిల్లల విభాగంలో బాలల దినోత్సవం నిర్వహించారు. సంస్థ డీన్ డాక్టర్ పి.వి.సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, వైద్యులు,పాల్గొన్నారు.




చాక్లెట్లు ఇస్తున్న అనిల్ నీరుకొండ ఆసుపత్రి డీన్ డాక్టర్ సుధాకర్

**ఎంవిపి.కాలనీ** : ఉషోదయ జంక్షన్ వద్దగల కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూలులో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎం.సాయి లక్ష్మి మాట్లాడారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హిడెన్ స్ప్రౌట్స్ పాఠశాలలోని మానసిక వికలాంగ పిల్లలకు గురుస్థానం పాఠశాల యాజమాన్యం నిత్యావసర వస్తువులను అందించింది. గురుస్థానం పాఠశాల డైరెక్టర్ ఎస్.ఖాన్ మాట్లాడారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషా, ప్రిన్సిపాల్ గౌసియా బేగం పాల్గొన్నారు.

**సింహాచలం:** సింహాచలం, అడవివరం ప్రాంతాల్లో నెహ్రూ జయంతిని, బాలల దినోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. అడవివరం గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజు ఆధ్వర్యాన నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అడవివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, దేవస్థానం సంస్కృత పాఠశాలలోనూ పిల్లల దినోత్సవాలను నిర్వహించారు.

**కూర్మన్నపాలెం** : కూర్మన్నపాలెం ముస్తాఫా జంక్షన్ సమీపంలోని న్యూ హారిజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ యు.కాశీదేవుడు బహుమతులను అందజేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి రవి పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులిస్తున్న న్యూహారిజన్ ప్రిన్సిపల్ కాశీదేవుడు

**ఆనందపురం** : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా భీమునిపట్నం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి 15వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ విజయలక్ష్మి హాజరై పిల్లలనుద్దేశించి ప్రసంగించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. భీమునిపట్నం బార్ అసోసియేషన్ సెక్రటరీ నమ్మి సూరిబాబు, ఆనందపురం సిఐ జి.రామచంద్రరావు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు, కెఆర్‌కె.పట్నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనందపురం గ్రామ సచివాలయం, ఎంపియుపి పాఠశాలలో సర్పంచ్ చందక లక్ష్మి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చందక సూరిబాబు, పినగాం పెదరామారావు, చందక శంకర్, మెడిశెట్టి రాంజీ, రెడ్డిబాబు, అప్పలస్వామి, చందక అప్పలనాయుడు, విఆర్ఓ అప్పలరాజు పాల్గొన్నారు

వెల్లంకి రవీంద్ర భారతి పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంగలక్ష్మి, ఎజిఎం ఉమామహేశ్వరరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

గొట్టిపల్లి న్యూలైఫ్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు, డ్యాన్సులు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్యామ్‌మాథ్యూస్, ప్రిన్సిపల్ జయశ్యామ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్వామి వివేకానంద పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయాధికారి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పద్మనాభం** : తునివలస ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అవనాపు అరుణ్‌కుమార్ ఆధ్వర్యాన చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు.

**పిఎం పాలెం** : పిఎం.పాలెం శ్రీహెల్పాల్ అసోసియేషన్, పిఎం పాలెం శిక్షకరణ సేవా సంఘం ఆధ్వర్యాన బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేక అతిథులుగా ప్రముఖ బ్యూటీషియన్ బి.ప్రమీల, జి.జి.రామారావు, డొంకాడ అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు. చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండవకురిటి లక్ష్మి, పాడి కనకమహాలక్ష్మి, దుర్గాదేవి, భవాని, మేరీ రమ్య, పొట్నూరు కుసుమ, సతీ-పార్వతి, డొంకాడ వసంత, నమ్మి సంతోషి పాల్గొన్నారు.

## 'స్నేహ.. చిరుమువ్వలు'పిల్లల ప్రత్యేక సంచిక ఆవిష్కరణ




గాజువాకలో ప్రజాశక్తి సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ సునీత, సంస్థ జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-యంత్రాంగం


**బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాశక్తి ముద్రించిన స్నేహ చిరుమువ్వలు పిల్లల ప్రత్యేక సంచికను మంగళవారం పలుచోట్ల ఆవిష్కరించారు.**

**గాజువాక** : సుందరయ్యకాలనీలోని రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూల్లో స్నేహ చిరుమువ్వలు పిల్లల ప్రత్యేక సంచికను ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరావు ఆధ్వర్యాన ఎంఇఒ సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ పుస్తకంలో విలువైన సమాచారం ఉందన్నారు. విద్యార్థులు రాసిన కథలు, వేసిన బొమ్మలు ఉన్నాయని చెప్పారు. భవిష్యత్తులో వచ్చే సంచికలకు ఈ పాఠశాల విద్యార్థులు కూడా మంచి కథలు రాసి, బొమ్మలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గాజువాక అధ్యక్షులు ఎల్.కృష్ణారావు, ప్రజాశక్తి అడ్వర్టైజ్‌మెంట్ విభాగం ఇన్‌ఛార్జి రాజేష్‌రెడ్డి, సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి అప్పలరాజు, స్కూల్ కరస్పాండెంట్ ఎస్‌వికె.పరుశురామ్ పాల్గొన్నారు.

**పద్మనాభం** : పద్మనాభం శాఖా గ్రంథాలయంలో ప్రజాశక్తి ముద్రించిన స్నేహ చిరుమువ్వలు పిల్లల ప్రత్యేక సంచికలను ఎంపిపి రాంబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వి.నాగరాజు, నారాయణ, పాల్గొన్నారు.

**విశాఖపట్నం** : ప్రకాష్ విద్యాలయంలో ప్రజాశక్తి పిల్లల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మురళీ మనోహర్, కల్పన మాట్లాడుతూ, పిల్లల ప్రత్యేక సంచికను తీసుకొచ్చిన ప్రజాశక్తికి అభినందనలు తెలిపారు. ఈ పుస్తకంలో ఉన్న కథలు, వ్యాసాలు పిల్లలను ప్రభావితం చేసేవిగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**మధురవాడ** : జివిఎంసి 7వ వార్డు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర విద్యాపీఠ్‌లో స్నేహ చిరుమువ్వలు పిల్లల ప్రత్యేక సంచికను పాఠశాల అధినేత వై.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాశక్తి ముద్రించిన ఈ మ్యాగజైన్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం విద్యార్థులకు స్నేహ మ్యాగజైన్‌ను పంపిణీ చేశారు.



ప్రజాశక్తి సంచికను ఆవిష్కరిస్తున్న విద్యాపీఠ్ అధినేత వెంకటేశ్వరరావు

## సిపిఎం విశాఖ జిల్లా కమిటీకి భూరి విరాళం



విరాళం అందజేస్తున్న రిటైర్డు ఉద్యోగి జక్కాన సత్యనారాయణ

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** సిపిఎం విశాఖ జిల్లా కమిటీకి డాక్ లేబర్‌బోర్డులో పనిచేసి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందిన జక్కాన సత్యనారాయణ రూ.50 వేలను విరాళంగా అందజేశారు ఆయనకు పార్టీ జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది. సత్యనారాయణ డాక్ లేబర్ బోర్డులో పనిచేస్తూ యునైటెడ్ పోర్టు, డాక్ ఎంప్లాయీస్ యూనియన్‌లో చురుగ్గా పనిచేశారు. ఇటీవల జరిగిన కో - ఆపరేటివ్ సోసైటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి కార్మికుల సమస్యల మీద నిరంతరం పని చేశారు. విశాఖపట్నం పోర్టు, డిఎల్‌బిలో సిఐటియును విస్తరించడంలో కీలకపాత్ర పోషించారు. 2023 అక్టోబరులో రిటైర్ అయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు తనవంతుగా రూ.50 వేలు విరాళంగా అందించారు. ఆ మొత్తాన్ని పార్టీ జగదాంబ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, బి.జగన్ స్వీకరించారు.

## విసిసి ఆధ్వర్యాన ఆటల పోటీలు


ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** చిల్డ్రన్స్ డే సందర్భంగా విసిసి ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ చోట్ల ఆటల పోటీలు జరిగాయి. ఆసరా ఛారిటబుల్ సొసైటీ, రోటరీ క్లబ్ విశాఖపట్నం సహకారంతో వీటిని నిర్వహించారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నట్టు విసిసి కన్వీనర్ కె.సుశీల తెలిపారు. రన్నింగ్, డ్రాయింగ్, చెస్, కేరమ్స్, క్విజ్, కోకో, కబడ్డీ, త్రో బాల్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ వంటి పోటీలు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలు జరిగాయన్నారు. ఆరోగ్యకరంగా పిల్లలు ఎదగాలంటే కచ్చితంగా పిల్లలకు క్రీడలను అలవాటు చేయాలని తెలిపారు. పోటీల్లో భీమిలి, పరదేశి పాలెం, అరిలోవ, మద్దిలపాలెం, వన్‌టౌన్, మల్కాపురం, కంచరపాలెం, గోపాలపట్నం, పెందుర్తి, గాజువాక, ఉక్కునగరం, కూర్మన్నపాలెం ఏరియాల్లోని బాలలు పాల్గొన్నారు. ఎల్లాజీ, నీలవేణి, మణి, దీప్తి, సరోజిని, ఎస్.అరుణ, శైలజ, అరుణ కుమారి, గీతాంజలి, లీలావతి, హరిత, సుమ, కృష్ణారావు, ఆలేఖ్య, కుసుమ, యామిని, కృష్ణవేణి, ఉష, హేమ, స్వర్ణలత, దివ్య, అప్పలకొండ, అప్పారావు ఆయా చోట్ల కార్యక్రమాలకు నేతృత్వం వహించారు.

## వెంకటేశ్వర వైభవ యాత్రకు ఘనస్వాగతం

**ప్రజాశక్తి- యస్ రాయవరం** : విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీవెంకటేశ్వర వైభవయాత్ర మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. 100రోజులు 500 దేవాలయాలను దర్శనార్థం సెప్టెంబర్ 23న బయలుదేరిన యాత్ర మంగళవారం ఉదయం పాయకరావుపేట రామాలయం నుండి బయలుదేరి ఉపమాక వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించి రాయవరం చేరుకుంది. వాసవి క్లబ్ అనకాపల్లి రూరల్ అధ్యక్షులు పడమట మంగరాజు ఆధ్వర్యంలో స్థానిక వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి అనంతరం కశింకోట వెంకటేశ్వర స్వామి ఆలయం అనకాపల్లి గాంధీ నగర వెంకటేశ్వర స్వామి ఆలయం అనకాపల్లి 1వే ట్రాఫిక్ కోవెల దర్శించి విశాఖపట్నం వెళుతున్నటు వాసవి క్లాబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్( వి216) పిఎస్ వరహాలరావు తెలిపారు. కార్యక్రమంలో వై.నరసింగరావు వైస్ గవర్నర్ కంచెల్లా రమేష్ టిఎస్‌ఎస్ గుప్తా, పులి సత్తిబాబు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వల్లే సాగునీటి కష్టాలు!

### మాజీ ఎమ్మెల్యే రామానాయుడు


పాలవెల్లి జలాశయం పరిశీలిస్తున్న రామానాయుడు

**ప్రజాశక్తి- చీడికాడ** : ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్ల పాలవెల్లి జలాశయం ఆయకట్టు భూముల్లోని పైర్లు ఎండిపోయే పరిస్థితి ఉందని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మండిపడ్డారు. మంగళవారం రిజర్వాయర్‌ను సందర్శించారు. ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలవెల్లి జలాశయం నుంచి సుమారు 12.6 హెక్టర్లకు సాగునీరు సరఫరా చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ జలాశయం గేట్లు లీకేజీ ద్వారా నీరంతా వథాగా పోవడంతో నేడు పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని మండిపడ్డారు. రైతులు పంట చేతికొచ్చే దశలో పైర్లు ఎండిపోవడంతో రైతులు పెట్టుబడులతోపాటు మొత్తం నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. సాగునీటి సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు ఇవేవీ పట్టడం లేదని ఎద్దేవా చేశారు. పేదల భూములు లాక్కోవడం, దోచుకోవడం, ఇసుక దందాలే ముఖ్యంగా బూడి వ్యవహరిస్తున్నారని రామానాయుడు ఆరోపించారు ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి చీడికాడ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలనికోరారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు, కోనాం జలాశయం మాజీ చైర్మన్ గండి ముసలినాయుడు, సర్పంచ్ శ్రీరామమూర్తి, ఎంపీటీసీ పైలాముత్యాల నాయుడు, మాజీ సర్పంచ్‌లు పంచాడ దాలినాయుడు, వేపాడ నాగేశ్వరావు, యూనిట్ ఇంచార్జి సింగంపల్లి అప్పారావు,కొల్లి పైడం నాయుడు, గ్రామ అధ్యక్షులు శరగడం శివ, సింగంపల్లి కష్ణ, బండారు దయాకర్, వెంకటరమణ, చిన్నం నాయుడు, వెంకట్రావు, రాపేటి జోగినాయుడు, బూత్ ఇంచార్జి కృష్ణ, శ్రీను,గోవింద్, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్లకు 'ఉపాధి' నిధుల కేటాయింపులో అవకతవకలు

### సోషల్ ఆడిట్ ప్రజావేదికలో వెలుగులోకి అక్రమాలు

### రూ.ఐదు లక్షలకు పైగా నిధుల రికవరీకి ఆదేశం


సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరంలో పాల్గొన్న అధికారులు

**ప్రజాశక్తి - రావికమతం** : నిబంధనకు విరుద్ధంగా రెండంతస్తుల పక్కా ఇళ్లకు కూడా ఉపాధి హామీ పథకం నిధులు చెల్లించారని పలువురు మండల రిసోర్స్ పర్సన్‌లు ప్రజావేదిక దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎపిడి ఎం.రోజారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో 2022- 23 ఆర్థిక సంవత్సరంలో 29 పంచాయతీలలో క్షేత్రస్థాయిలో సోషల్ ఆడిట్ నిర్వహించిన సిబ్బంది ప్రజావేదికలో నివేదికలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపాధి పనుల అమలులో పలు అక్రమాలు చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకంలో వేతనం తీసుకున్న వారి హాజరు మస్తర్లులో వేయలేదని, పని ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయలేదని, గ్రామాల్లో నెలకు ఒకసారి చేపట్టిన పనులకు సంబంధించి సమక్షించేందుకు నిర్వహించవలసిన రోజ్‌గార్ దివాస్‌కు మండలస్థాయి అధికారులు హాజరు కాలేదని వెల్లడించారు.

ఈ అభ్యంతరాలపై అడిషనల్ పిడి ఎం.రోజారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి అభ్యంతరాలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. అంతకుముందు ఉపాధి హామీ పథకం జిల్లా విజిలెన్స్ అధికారి నిర్మలాదేవి సామాజిక తనిఖీలో వెలుగు చూసిన అవకతవకల్లో ఇంకనూ రూ.5 లక్షలకు పైగా రికవరీ చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకన్న బాబు, ఎంపిపి పైలా రాజు, ఎపిడి మణికుమార్, పిఆర్ జెఇ సుమతి, ఎపిఒ కాశీ, ఇసి కామేష్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ తక్షణ కర్తవ్యం



సేవ్ డెమొక్రసీ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న అయ్యన్న, టిడిపి నేతలు

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ :** రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. మంగళవారం నర్సీపట్నంలో మాజీ మంత్రి అయ్యన్న ఇంటి వద్ద విశాఖ జిల్లా తెలుగు యువత నాయకుడు ఆడారి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో డెమోక్రసీ ఇన్ డేంజర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోకుంటే ఎపి మనుగడ, భవిష్యత్ ప్రశ్నార్థకమౌతు ందన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాతవరం మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, తాండవ ప్రాజెక్టు మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రేవుపోలవరం తీరంలో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

**ప్రజాశక్తి యస్ రాయవరం** : మండలంలోని తీర ప్రాంతగ్రామమైన రేవుపోలవరం తీరంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్ఐ పి ప్రసాదరావు తెలిపారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ, కార్తీకమాసం ప్రారంభమైనందున వనసమారాధనకు వచ్చే వారు సముద్రంలో స్నానం చేసేటప్పుడు అలల ఉధృతికి ప్రమాదానికి గురికాకుండా, గత సంఘటనల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలనే సూచనలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. బీచ్‌లో మద్యం తాగడం, ఇతర అసాంఘికకార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కొండపక్క రాళ్ళ వద్ద జెట్టీ శిధిలావస్థకు చేరినందున జెట్టీ మీదకు, దిగువ భాగంలో స్నానాలు నిషేధమన్నారు. 'మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారు, జాగ్రత్తగా ఉండాలి' అనిహెచ్చరిక బోర్డులలో సూచించినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## సైనికుడిపై దాడి కారకులను డిస్మిస్ చేయాలి

### - మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు


మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ :** ఇటీవల పరవాడలో ఆర్మీ సైనికుడిపై దాడి చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. పోలీసులు దిశ యాప్ ఒటిపి చెప్పాలని అడగ్గా, ఎందుకు చెప్పాలని ప్రశ్నించడంతో ఆర్మీ సైనికుడిని అక్కడ పోలీసులు దారుణంగా కొట్టారన్నారు. కేవలం సస్పెన్షన్‌తో దీన్ని సరిపెట్టాలని చూడడం సైనికులను అవమానించడమేనన్నారుతక్షణమే ఆ ముగ్గురు పోలీసులను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్‌పి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## అంతుచిక్కని వ్యాధితో ఆవులు మృత్యువాత

**ప్రజాశక్తి-రోలుగుంట :** మండలంలోని కొంతలం గ్రామంలో ప్రాణాంతకరమైన వ్యాధి సోకి ఆవులు మృత్యువాత పడుతున్నాయని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కోట రాజుబాబుకు చెందిన ఆవుకు ప్రాణాంతకమైన వ్యాధి సోకడంతో ప్రాణప్రాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్నారు. గ్రామంలో మరికొన్ని ఆవులు ఇటువంటి వ్యాధితో మృతి చెందాయని, తక్షణమే పశు వైద్యాధికారులు స్పందించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆవుల ప్రాణాలను కాపాడాలని పాడి రైతులు కోరుతున్నారు.

## 250 మందికి కంటి పరీక్షలు


కంటి వైద్య శిబిరాన్ని, ప్రారంభిస్తున్న సిఐ అప్పన్న

**ప్రజాశక్తి -యస్ రాయవరం :** వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డు ఎస్‌కెఎల్‌ఎం దాబా వద్ద జనసేన నాయకులు శానాపతి బాబురావు మాష్టారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నక్కపల్లి సిఐ జి. అప్పన్న ప్రారంభించారు. మంగళవారం తన కుమార్తె కుసుమ కావ్య జ్ఞాపకార్థం బాబురావు మాష్టారు నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సౌజన్యంతో ,కిరణ్మయి కంటి ఆసుపత్రి నిర్వహణలో 250 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 82 మందిని ఉచిత కంటి ఆపరేషన్లుకు గుర్తించారు. కార్యక్రమంలో దమ్ము రాజు, కోన దుర్గా ప్రసాద్, గుర్రం ధన, గుర్రం శ్రీను, బల్లంకి రాజు,పులి సత్తిబాబు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు సాయం


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

**ప్రజాశక్తి -యస్ రాయవరం** : మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కట్టుబట్టలతో నడిరోడ్డుపైకి వచ్చిన బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆదుకున్నారు. మంగళవారం బాధితులను పరామర్శించి, ఓదార్చారు. నిత్యావసర సరుకులు పిల్లలకు స్కూల్ డ్రెస్ బుక్స్ కొంత ఆర్థిక సహాయం చేసారు. కార్యక్రమంలో పాల పెసిడెంట్ కర్రీ బాబురావు, కర్రీ శ్రీను, సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు గారా ప్రకాష్, వీఆర్వో సూరిబాబు, సెక్రటరీ ప్రసాదు పాల్గొన్నారు.